రాయ లేలిన రాయదుర్గంలోని

# ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయం

రాయలసీమలో పేరు గాంచిన శిలా దుర్గ మీ రాయ దుర్గం. మహామంత్రి తిమ్మ రుసు తమ్ముడు గోవింద మంత్రిని రాయ దుర్గ పాలకునిగా నియమించి అతనికి తోడుగా పాలెగాండ్ర అల్లర్లను అణచమని భూపతిరాయని కూడా యీ ప్రాంతానికి వంపాడు కృష్ణదేవరాయులు. కొంతకాలం గడిచాక బలాన్ని పుంజుకున్న భూపతి రాయడు అల్లరి మూకలను అణచివేసి తానే పాలకుణ్ణని ప్రకటించు కున్నాడు. అందువలననే యీరాయ దుర్గానికి భూపతి రాయుని కొండ అనే నామాంతరము కూడా వున్నది. క్రీ॥ శ॥ 1565 లు జరిగిన తాళి కోట యుద్ధానంతరం యీ దుర్గం కోనేటి నాయకుని కుమారుడు వెంకటపతి నాయ కుని అధీనంలోకి వచ్చింది. ఆ తరువాత కొద్దికాలం టిప్పుసుల్తాన్ పాలన క్రింద వుండి 1800 సం॥ములో బ్రిటీషు పాలకుల హస్త గత మెంది.



గాలిగోపుర దృశ్యం

పాడు పడిపోయి శిథిలావస్థలో నున్న యీ కోట ద్వారము దాటి లోపలకు ప్రవే సిస్తే పూజా పునస్కారములు లేని అనేక దేవాలయాలు దర్శనమిస్తాయి. కాని వాటిలో నిత్య నైవేద్యములతో విలసిల్లు తున్నది ఒక్క ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవా లయము మాత్రమే.

దీని కొక యథార్థమైన స్థల పురాణ మున్నది. మొదట అరణ్యముగా వున్న యీ ప్రాంతానికి ఆనాటి ఏలిక వేంకట పతి నాయకుడు ససైన్యముగా వేటకు వచ్చి ఒక ప్రాంతములో డేరా వేసుకున్నా డట. వేట బడలికతో ఒడలు మరచి నిద్రి స్తున్న వేంకటపతి నాయకుని ఎవరో వీపు తట్టి లేపి యీ ప్రాంతములో వేంకటేశ్వర లక్ష్మీ పద్మావతి తాయారు విగ్రహా లున్నాయి అని చెప్పినట్లు కల వచ్చింది. తెల్లవారిలేచి తనవారి కందరకూ ఆ విషయం తెలిపి, ఆ పగలెల్లా స్వామివారి ప్రార్థనలతో గడిపి, ఏప్రదేశములో ఆవిగ్రహాలున్నాయో తెలుప వలసిందిగా ప్రార్థించి రెండవరాత్రి నిద్రించాడు. తిరిగి ఆ రాత్రి స్వామివారు స్వప్నములో దర్శనమిచ్చి నీ డేరా క్రిందనే మేమున్నాము. మమ్ములను వెలికి తీసి ప్రతిష్ఠ జరిపించమని అనుజ్ఞ యిచ్చి స్వామి వారు అదృశ్యమైనారు.

పణితపు వాగేశ్వరరావు

తెల్లవారగనే వేంకటపతి నాయకుడు తన భార్యలతో పూజాదికములను ముగించి బ్రాహ్మణోత్తములు వేదపఠనం గావించు చుండగా, తన డేరా క్రింద త్రవ్వించగా అక్కడ స్వామివారు అమ్మవార్లతో సహా వరుండివున్న విగ్రహాలు లభించాయి. వెంకటపతి నాయకుని ఆనందానికి అవధులు లేవు. వెంటనే రాయదుర్గ ప్రజలను ఆహ్వా నించి దేవాలయ నిర్మాణము గావించి, ఒకానొక శుభ ముహూర్తాన వేదఘోషలు మిన్ను ముట్టుచుండగా ఆ విగ్రహాలను సశాస్త్రీయంగా ప్రతిష్ఠ జరిపించాడు.

అప్పుడు బళ్ళారి జిల్లాలో వున్న యీ ప్రాంతానికి కలెక్టరు ఆస్తికుడైన "సర్ థామస్ మన్రో" అనే తెల్లదొర. వారి స్వామి వారి మహత్తువిని యథార్థం తెలుసు